మృతుడి కుటుంబానికి ఎర్రబెల్లి పరామర్శ

బాధితులను పరామర్శిస్తున్న ఎర్రబెల్లి

రాయపర్తి, ఏప్రిల్ 19: కొత్తూరుకు చెందిన దొడ్డ సోమయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గురువారం మృతుడి నివాసానికి చేరుకుని బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట నాళ్లం శంకరయ్య, దొమ్మాటి సుభాష్ తదితరులు ఉన్నారు.

'బీఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశానికి తరలిరావాలి'

నర్సంపేట రూరల్, ఏప్రిల్ 19 : బీఆర్ఎస్ నర్సంపేట నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశానికి మండలంలోని 27 గ్రామాల నుంచి బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులు భారీగా తరలిరావాలని బీఆర్ఎస్ నర్సంపేట మండల అధ్యక్షుడు నామాల సత్యనారాయణ ఒక ప్రకటనలో కోరారు. ఈ నెల 22న ఉదయం 10 గంటలకు నర్సంపేట పట్టణం ద్వారకపేటలోని ఎంఏఆర్ ఫంక్షన్ హాల్‌లో సమావేశం ఉంటుందని పేర్కొన్నారు. ఎంపీ మాలోత్ కవిత, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి హాజరు కానున్నట్లు పేర్కొన్నారు.

'కూరపాటి'లో ప్రపంచ కాలేయ దినోత్సవం

పోస్టర్లు ఆవిష్కరిస్తున్న డాక్టర్ కూరపాటి రమేశ్

హనుమకొండ చౌరస్తా, ఏప్రిల్ 19 : హనుమకొండలోని కూరపాటి హాస్పిటల్‌లో డాక్టర్ కూరపాటి రమేశ్ హాస్పిటల్ సిబ్బందితో కలిసి ప్రపంచ కాలేయ దినోత్సవ పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మద్యపానం, ధూమపానం వల్ల కాలేయ సంబంధిత వ్యాధులు ఎక్కువగా వస్తాయని వివరించారు. అనంతరం హాస్పిటల్ సిబ్బందితో మద్యం మానేస్తామని ప్రమాణం చేయించారు. ఆల్కహాల్ డీ-అడిక్షన్ సెంటర్ సమాచారం అందుబాటులోకి తేవడానికి ప్రత్యేక సెల్‌ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

డిప్లామా కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

గిర్మాజీపేట, ఏప్రిల్ 19 : హైదరాబాద్‌లోని శ్రీమతి దుర్గాబాయి దేశ్‌ముఖ్ ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి మూడేళ్ల డిప్లామా కోర్సుల్లో ప్రవేశాలకు ఆహ్వానిస్తున్నారు. అనాథ, పాక్షిక అనాథ, పేదరికంలో ఉన్న బాలికలు, అక్రమ రవాణాకు గురైన బాలికలు, సంరక్షణ కేంద్రంలో ఉన్న బాలికలు, మహిళా సంస్థలో ఉన్న బాలికలు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని డీడబ్ల్యూవో శారద తెలిపారు. దరఖాస్తు ఫారాలను మే 17లోగా హనుమకొండ కాకాజీకాలనీలోని బాలరక్షకా భవన్ కార్యాలయంలో అందజేయాలని కోరారు. వివరాలకు 9701762709, 6302544415 నంబర్లలో సంప్రదించాలని డీడబ్ల్యూవో కోరారు.

మెడికల్ కాలేజీలో ఉద్యోగాల కోసం..

ఖిలావరంగల్, ఏప్రిల్ 19 : నర్సంపేట ప్రభుత్వ వైద్య కళాశాలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలకు ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో భర్తీ చేసేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు వరంగల్ కలెక్టర్ పీ ప్రావీణ ఒక ప్రకటనలో తెలిపారు. డీ సెక్షన్ హాలులో అంటెండర్ పోస్టులు నాలుగు ఉన్నట్లు తెలిపారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు 10వ తరగతి లేదా సమాన పరీక్షలో ఉత్తీర్ణులై ఉండాలని, అనాటమీ డిసెషన్ లేదా ఫోరెన్సిక్ మెడిసిన్ విభగాంలో కనీసం ఏడాది అనుభవం ఉండాలని తెలిపారు. అలాగే, ల్యాబ్ అటెండర్ ఉద్యోగాలు నాలుగు ఉన్నట్లు తెలిపారు. అభ్యర్థులు గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి బీఎస్‌సీఎంఎల్‌టీ లేదా డీఎంఎల్‌టీలో డిగ్రీ లేదా డిప్లామా కలిగి ఉండాలన్నారు. థియేటర్ అనస్థీషియా అసిస్టెంట్ నాలుగు పోస్టులకు బీఎస్సీ ఎంఎల్‌టీ లేదా ఎంఎల్‌టీ ఉత్తీర్ణులై ఉండాలని తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తు ఫారాలను పూర్తి చేసి నర్సంపేటలోని ఏరియా దవాఖానలో సమర్పించాలని సూచించారు. ఈ నెల 24న సాయంత్రం 5 గంటల్లోగా జిరాక్స్ ప్రతులను అందజేయాలన్నారు. వివరాలకు 08718-230226 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

22లోపు పాలిసెట్‌కు దరఖాస్తు చేసుకోవాలి

పరకాల/హనుమకొండ చౌరస్తా, ఏప్రిల్ 19 : ప్రభుత్వ, ప్రైవేట్ పాలిటెక్నిక్ కళాశాలల్లో డిప్లామా కోర్సుల్లో అడ్మిషన్ల కోసం నిర్వహించనున్న పాలిసెట్‌కు ఈ నెల 22లోపు దరఖాస్తు చేసుకోవాలని పరకాల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రిన్సిపాళ్లు బండి శ్రీనివాస్, బైరి ప్రభాకర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రవేశ పరీక్ష మే 24న నిర్వహిస్తామన్నారు.

ఉచిత శిక్షణతో ఉపాధి పొందాలి

కరీమాబాద్, ఏప్రిల్ 19 : మహిళలు ఉచిత శిక్షణతో ఉపాధి పొందాలని 32వ డివిజన్ కార్పొరేటర్ పల్లం పద్మ అన్నారు. ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ ఆర్థిక సహకారంతో ఎస్ఆర్ఆర్‌తోటలో శుక్రవారం ఉచిత మగ్గం శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. మహిళలు మగ్గం శిక్షణను వినియోగించుకోవాలని ఆమె కోరారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పల్లం రవి పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

లోన్స్

★SBH లో ఖాతా ఉన్న ప్రభుత్వ ఉద్యోగస్తులకు శుభవార్త, ఎటువంటి సమస్యలున్న Solve చేసి లోన్స్ ఇప్పించబడును. సంప్రదించండి సెల్ : 9493910808.
TW-323304

ఆదిత్య శ్రీ రియాల్టర్స్ & డెవలపర్స్

★మీకు సంబంధించిన ఖాళీ స్థలాలను గానీ, ఇళ్ళ స్థలాలను గానీ, వ్యవసాయ స్థలాలను గానీ మాకు డెవలప్‌మెంట్‌కి ఇవ్వండి మీరు ఆశించినంత పొందండి సంప్ర: 9394326111, 7981174745.
NTW-323040

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

VEHICLES FOR SALE

★AP25AQ-3132 RAVINDER THOTA RAPID 1.5 TDI CR ELEGANCE DIESEL 5 SEATER 2012 TS03UB-0736 SRINIVAS PINDI MAHINDRA DI 3200 FBT 2015 Auction Date 20-04-2024. Venue : Shriram Auto Mall India Ltd Bollikunta Warangal. Cont: Shriram Finance Limited H.No: 4-316, 4-317, 4-318, Ground Floor, Parkal, Warangl. Cell : 9704123166, 998976642
NTW-000

WANTED

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K Ph: 9640258899/9640468899
NT-311829

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556 9182777557
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

నిజాయితీపరులకు ఓటు వేయండి

కలెక్టర్ సిక్తా పట్నాయక్

అదాలత్ వద్ద ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్

హనుమకొండ/హనుమకొండ చౌరస్తా, ఏప్రిల్ 19 : అదాలత్ జంక్షన్ వద్ద శుక్రవారం మానవహారం ఏర్పాటు చేసి ఓటు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ.. సమర్థత, జవాబుదారీతనం కలిగిన నాయకుడిని ఎన్నుకోవాలని సూచించారు. నాయకులిచ్చే కానుకలు, డబ్బులకు తల్లిలాంటి ఓటును అమ్ముకోవద్దని, తాత్కాలిక అవసరాలకు లొంగిపోయి ఓటు వేస్తే ప్రశ్నించే అవకాశాన్ని కోల్పోయే అవకాశం ఉందన్నారు. శారీరక దివ్యాంగులు, చూపు లేని వారు, బధిరులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీల్ చైర్, ర్యాంపు, సంకేత భాష, బ్రెయిలీ లిపి బ్యాలెట్ పేపర్, వృద్ధులకు వలంటీర్ల సహాయం అందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా సాంస్కృతిక సారథి కళాకారులు పాడిన పాటలు ఆకట్టుకున్నాయి. అనంతరం జిల్లా ఉన్నతాధికారులు గాల్లోకి బెలూన్లను వదిలారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు వెంకట్ రెడ్డి, రాధికాగుప్తా, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, డీఆర్డీవో నాగపద్మిని, డీడబ్ల్యూవో మధురిమ, అడిషనల్ డీఆర్డీవో శ్రీనివాసరావు, బీసీ సంక్షేమ శాఖ ఉప సంచాలకులు రాంరెడ్డి, పౌరసంబంధాల శాఖ అదనపు సంచాలకులు భానుప్రసాద్, డీఈ భూపాల్ రెడ్డి, జిల్లా స్వచ్ఛ భారత్ కోఆర్డినేటర్ పసునూరి సంపత్, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కొనుగోళ్లను వేగవంతం చేయాలి..

ధర్మసాగర్/వేలేరు : ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులకు సూచించారు. ధర్మసాగర్‌లోని పీఏసీఎస్, నారాయణగిరి, వేలేరులోని ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సెంటర్లకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే కాంటాలు పెట్టి మిల్లులకు పంపించాలన్నారు. వర్ష సూచనలు ఉండడంతో ఎనుమాముల మార్కెట్ నుంచి టార్పాలిన్లు తెచ్చుకోవాలన్నారు. డీసీవో రవీంద్ర, డీఎం మహేందర్, ఏడీఏ దామోదర్ రెడ్డి, తహసీల్దార్ సదాందం, ఏవో పద్మ, డీటీ రమేశ్, ఏఈవో దివ్య, పీఏసీఎస్ సీఈవో రాజిరెడ్డి ఉన్నారు.

వేధింపులతో ఆఫీసర్స్ క్లబ్ వర్కర్ ఆత్మహత్య

సుబేదారి, ఏప్రిల్ 19 : వేధింపులతో మనస్తాపానికి గురై సుబేదారి ఆఫీసర్స్ క్లబ్ వర్కర్ ఆత్మహత్య చేసుకున్నాడు. సుబేదారి సీఐ సత్యనారాయణరెడ్డి కథనం ప్రకారం.. గోపాలపురం ప్రాంతానికి చెందిన గొట్టికొప్పుల శ్రీనివాస్(42) సుబేదారి ఆఫీసర్స్ క్లబ్‌లో వర్కర్‌గా పనిచేస్తుండేవాడు. క్లబ్ మెంబర్‌షిప్ పేరుతో క్లబ్ మాజీ సెక్రటరీ చెరుకు రాజిరెడ్డి, మేనేజర్ గోలి గోపాల్‌రెడ్డి, పోడిశెట్టి రవి రూ.కోటి వసూలు చేశారు. ఇందులో వాటాగా శ్రీనివాస్‌కు రూ.10 లక్షలు ఇస్తామని అంగీకరించారు. అయితే, శ్రీనివాస్ వారిని పలుమార్లు డబ్బులు అడిగినా పట్టించుకోకపోవడంతో పాటు వేధింపులకు గురిచేశారు. దీంతో అతడు మనస్తాపానికి గురై గురువారం క్లబ్‌లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకున్నాడు. రాజిరెడ్డి, గోపాల్‌రెడ్డి, రవి వేధింపులతో ఆత్మహత్య చేసుకుంటున్నట్లు కుమారుడికి వీడియో రికార్డు చేసి పంపించాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ పేర్కొన్నారు.

ఆర్థిక ఇబ్బందులతో అర్చకుడు..

ఓంప్రకాశ్(ఫైల్)

కాశీబుగ్గ, ఏప్రిల్ 19 : ఆర్థిక ఇబ్బందులతో అర్చకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాల్లోకి వెళ్తే.. ఎస్ఆర్‌నగర్‌కు చెందిన మార్త ఓంప్రకాశ్(38) కాశీబుగ్గలోని కాశీవిశ్వేశ్వర స్వామి ఆలయంలో అర్చకుడిగా పని చేశాడు. ప్రస్తుతం మొగిలిచర్లలోని శివాలయంలో అర్చకుడిగా సేవలు అందిస్తున్నాడు. ఆర్థిక ఇబ్బందులు తాళలేక మనస్తాపానికి గురై శుక్రవారం తెల్లవారు జామున ఇంట్లో ఉరివేసుకున్నాడు. కుటుంబ సభ్యులు ఎంజీఎం దవాఖానకు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

రైలు కిందపడి యువకుడు..

కార్తీక్ రెడ్డి (ఫైల్)

కాజీపేట, ఏప్రిల్ 19 : ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక ఓ యువకుడు రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్న ఘటన మడికొండ గ్రామ శివారులో శుక్రవారం ఉదయం వెలుగు చూసింది. కాజీపేట రైల్వే జీఆర్పీ ఎస్సై మోహినుద్దీన్ తెలిపిన వివరాల ప్రకారం.. ఐనవోలు మండలం సింగారం గ్రామానికి చెందిన దోపతి కార్తీక్ రెడ్డి (31) ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నాడు. గురువారం రాత్రి కాజీపేట-పెండ్యాల్ స్టేషన్ల మధ్య రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. రైల్వే అధికారుల సమాచారంతో కేసు నమోదు చేసి మృతదేహాన్ని ఎంజీఎం దవాఖాన మార్చురీకి తరలించారు. అతడి తండ్రి యూకూబ్‌రెడ్డి కొంతకాలం క్రితం మృతిచెందాడు. చెల్లి వివాహం చేసుకుని బెంగళూరులో స్థిరపడింది. కార్తీక్‌రెడ్డి తల్లి కరుణతో గ్రామంలోనే నివాసముండేవాడని తెలిపారు.

అర్ధరాత్రి ఒకరిపై కత్తిపోట్లు

పోచమ్మమైదాన్, ఏప్రిల్ 19: పోచమ్మమైదాన్ సమీపంలోని స్వాగత్ స్వీట్ హౌస్ ఎదురుగా ఒకరిపై హత్యాయత్నం చేసిన ఘటన గురువారం అర్ధరాత్రి జరిగింది. మట్టెవాడ సీఐ తుమ్మ గోపి కథనం ప్రకారం.. రామన్నపేటకు చెందిన పాకాల కిరణ్‌పై ఇదే ప్రాంతానికి చెందిన ఉప్పల సాయి కత్తితో దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డాడు. దీంతో అతడిని చికిత్స కోసం ఎంజీఎంకు తరలించారు. సాయి గతంలో రేప్ కేసులో జైలుకు వెళ్లి బెయిల్‌పై వచ్చినట్లు పోలీసులు తెలిపారు. తనపై ఉన్న కేసును విరమించుకోవాలని ఈ దాడికి పాల్పడినట్లు తెలుస్తున్నది. బాధితుడి భార్య వర్షిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

ఓటింగ్ శాతం పెంచేందుకు ప్రత్యేక చర్యలు

వరంగల్ కలెక్టరేట్‌లో సెల్ఫీ పాయింట్ ఏర్పాటు

వరంగల్ జిల్లా ఎన్నికల అధికారి ప్రావీణ్య

సెల్ఫీ పాయింట్ వద్ద ఫొటో దిగుతున్న ప్రావీణ్య

ఖిలావరంగల్, ఏప్రిల్ 19 : వరంగల్ పట్టణంలో ఓటింగ్ శాతం పెంచుందుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పీ ప్రావీణ్య అన్నారు. శుక్రవారం అదనపు కలెక్టర్ జీ సంధ్యరాణి, డీఆర్వో శ్రీనివాస్‌తో కలిసి వరంగల్ కలెక్టరేట్‌లో ఆవరణలో సెల్ఫీ పాయింట్ ఏర్పాటు చేసి ఫొటోలు దిగారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2018లో లోక్‌సభ, 2019, 2023లో శాసన సభ ఎన్నికల్లో వరంగల్ నగరంలో ఓటింగ్ శాతం తక్కువగా నమోదైనట్లు చెప్పారు. ఓటింగ్ శాతాన్ని పట్టణంలో పెంచేందుకు కళాజాత, 5కే రన్, ముగ్గుల పోటీలు, ముఖ్యంగా క్యాంపస్ అంబాసిడర్లను కళాశాలలో నియమించి, యువ ఓటర్లు అధికంగా ఓటు వేసేలా విస్తృత ప్రచారం చేస్తున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా కలెక్టరేట్ ప్రాంగణం, వరంగల్ రైల్వే, బస్టాండ్ వద్ద సెల్ఫీ పాయింట్లు ఏర్పాట్లు చేసి యువకులను ఆకర్షించి ఓటు నమోదు శాతం పెంచేందుకు చర్యలు చేపట్టామన్నారు. కార్యక్రమంలో జిల్లా స్వీప్ నోడల్ అధికారి భాగ్యలక్ష్మి, జడ్పీ సీఈవో రామిరెడ్డి, డీసీవో సంజీవరెడ్డి, ఏవో శ్రీకాంత్ పాల్గొన్నారు.

రేపు అండర్-18 బాలబాలికల బాస్కెట్‌బాల్ జట్ల ఎంపిక

హనుమకొండ చౌరస్తా, ఏప్రిల్ 19 : ఫాతిమానగర్‌లోని సెయింట్ గ్యాబ్రియల్స్ స్కూల్‌లో ఈ నెల 21న అండర్-18 బాలబాలికల బాస్కెట్‌బాల్ జట్ల ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు తాళ్లపల్లి రాజు, ప్రధాన కార్యదర్శి డోలి సాంబయ్య తెలిపారు. జూనియర్స్ సెలక్షన్‌లో పాల్గొనే క్రీడాకారులు ఆదివారం సాయంత్రం 5 గంటలకు హాజరుకావాలని, 1-1-2006 తర్వాత పుట్టిన వారు మాత్రమే పాల్గొనేందుకు అర్హులన్నారు. ఎంపికైన వారు ఏప్రిల్ 25 నుంచి 27 వరకు హైదరాబాద్‌లోని మియాపూర్ డీపీఎస్ స్కూల్‌లో జరుగనున్న జూనియర్ బాస్కెట్‌బాల్ ఇంటర్ డిస్ట్రిక్ట్ చాంపియన్‌షిప్‌లో పాల్గొంటారని, వివరాలకు 8328449263 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

27లోగా ప్రైవేట్ జూనియర్ కాలేజీలు నమోదు చేసుకోవాలి

హనుమకొండ చౌరస్తా, ఏప్రిల్ 19 : జిల్లాలో 90 శాతానికి పైగా ఉత్తీర్ణత సాధించిన ప్రైవేట్ జూనియర్ కళాశాలల యాజమాన్యాలు ఈ నెల 27లోపు www.telanganaepass.cgg.gov.inలోని E-Pass College Login లో కార్పొరేట్ కళాశాలల స్కీంలో పేరు నమోదు చేసుకోవాలని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు నిర్మల తెలిపారు. ఈ మేరకు హార్డ్ కాపీలను శాఖా కార్యాలయంలో 27లోపు సమర్పించాలని ఆమె సూచించారు.

ఆనంద నిలయంలో వైద్య శిబిరం

హనుమకొండ, ఏప్రిల్ 19 : అనురాగ్ హెల్పింగ్ సొసైటీ, ది నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వైస్ చైర్మన్ అనితారెడ్డి ఆధ్వర్యంలో బాలసముద్రంలోని బీసీ బాలికల వసతి గృహం, ఆనంద నిలయం ఆశ్రమంలో గణపతి సచ్చిదానంద స్వామి ట్రస్ట్ సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ లక్ష్మీనారాయణ పిల్లలకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులను అందించారు. కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ రజిత, సుజాత పాల్గొన్నారు.

రక్తదాతలు ముందుకు రావాలి

హనుమకొండ, ఏప్రిల్ 19 : రక్తదాతలు ముందుకు రావాలని, తలసీమియా బాధితులకు ప్రాణదాతలు కావాలని సుబేదారిలోని రెడ్‌క్రాస్ పాలకవర్గ సభ్యులు ఒక ప్రకటనలో కోరారు. బాధితరులకు ప్రతి 15 రోజులకు ఒకసారి రక్తం ఎక్కించాలని, లేకపోతే వారి ప్రాణానికి ముప్పు ఉంటుందన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని స్వచ్ఛంద సంస్థలు, యూత్ అసోసియేషన్లు, ఉద్యోగ సంఘాలు, యువత ముందుకు వచ్చి రక్తదానం చేయాలని వారు ఆ ప్రకటనలో కోరారు.

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి పూర్వ విద్యార్థుల కర్తవ్యం

కాజీపేట, ఏప్రిల్ 19 : పూర్వ విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయడం కర్తవ్యంగా భావించాలని వరంగల్ ఎంజీఎం దవాఖాన సూపరింటెండెంట్, కేఎంసీ ప్రిన్సిపాల్ డాక్టర్ వలపదాసు చంద్రశేఖర్ అన్నారు. 48వ డివిజన్ దర్గా కాజీపేట పరిధిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల సహకారంతో ఏర్పాటు చేసిన అభివృద్ధి పనులను శుక్రవారం ప్రారంభించారు. పూర్వవిద్యార్థులు రూ.లక్షకు పైగా విరాళం ఇచ్చి మరమ్మతులు చేయించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎన్ఎంఎం స్వామి, పూర్వ విద్యార్థులు కవి శనిగరపు రాజమోహన్, సమ్మయ్య, బర్ల యాకూబ్, రామదాస్, భాస్కర్ పాల్గొన్నారు.

'పాత పద్ధతిన రెన్యువల్ చేయాలి'

కాశీబుగ్గ, ఏప్రిల్ 19 : ప్రస్తుతం పాత లారీలకు ఫిట్‌నెస్ రెన్యువల్ చేయడానికి రూ. వెయ్యి నుంచి రూ. 13,700 పెంచారని, దానిపై కోర్టు స్టే ఇచ్చినప్పటికీ అధికారులు అమలు చేయడం లేదని లారీ ఓనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వేముల భూపాల్ అన్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రధాన సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డిని శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో లారీ ఓనర్స్ రాష్ట్ర అధ్యక్షుడు మంచిరెడ్డి రాజేందర్‌రెడ్డి, కోశాధికారి జాకీర్, నారాయణ పాల్గొన్నారు.

కడియం శ్రీహరిది నీతిలేని చరిత్ర : అరూరి

మాట్లాడుతున్న బీజేపీ ఎంపీ అభ్యర్థి అరూరి రమేశ్

వరంగల్, ఏప్రిల్ 19 : అధికారం ఎక్కడ ఉంటే అక్కడ ఉండే కడియం శ్రీహరిది నీతి లేని చరిత్ర అని బీజేపీ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి అరూరి రమేశ్ విమర్శించారు. శుక్రవారం హనుమకొండలో ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ టికెట్ ప్రకటించిన తర్వాత కాంగ్రెస్‌లోకి మారిన కడియంకు మెదడు పనిచేయడం లేదన్నారు. ఏ వ్యాపారం చేయని శ్రీహరికి హైదరాబాద్‌లోని మైహోంలో ఇల్లు, హనుమకొండలో ఇంద్రభవనం లాంటి ఇల్లు ఎక్కడి నుంచి వచ్చాయని ప్రశ్నించారు. రూ.60వేల జీతంతో ఔట్ సోర్సింగ్ ఉద్యోగం చేస్తున్న కడియం కావ్యకు కార్లు, బంగళాలు ఎలా వచ్చాయో చెప్పాలన్నారు. రాజకీయం అంటే ప్రజల మీద పడి దోచుకోవడం కాదన్నారు. త్వరలోనే కడియం జాతకం బయటపెడుతానని హెచ్చరించారు. సమావేశంలో మురళీధర్‌గౌడ్, హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంటా రవికుమార్ పాల్గొన్నారు.

జల్సాలకు అలవాటు పడి దొంగతనాలు

- చాకచక్యంగా పట్టుకున్న పోలీసులు
- నాలుగు బైక్‌లు, ఆటో స్వాధీనం

స్వాధీనం చేసుకున్న వాహనాలను చూపుతున్న ఏసీపీ

గిర్మాజీపేట, ఏప్రిల్ 19 : జల్సాలకు అలవాటు పడి వాహనాలను దొంగిలిస్తున్న ఓ వ్యక్తిని అరెస్ట్ చేసి, అతడి నుంచి రూ.2 లక్షల విలువైన 4 బైక్‌లు, ఆటోను స్వాధీనం చేసుకున్నట్లు ఏసీపీ నందిరాం నాయక్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఇంతెజార్‌గంజ్ పోలీస్‌స్టేషన్‌లో సీఐ మచ్చ శివకుమార్ ఆధ్వర్యంలో వివరాలు వెల్లడించారు. ములుగు జిల్లా మంగపేట మండలం మల్లూరుకు చెందిన షేక్ ఇమ్రాన్ మద్యానికి బానిసై పనులు చేయకపోవడంతో అతడి భార్య పిల్లలను తీసుకొని పుట్టింటికి వెళ్లిపోయింది. దీంతో ఇమ్రాన్ ఏడాది క్రితం కాశీబుగ్గకు వచ్చాడు. తన జల్సాలు తీర్చుకునేందుకు సులభంగా డబ్బు సంపాదించాలనే ఆలోచనతో వాహనాలను చోరీ చేస్తున్నాడు. ఈ క్రమంలో ఇమ్రాన్ గత నవంబర్‌లో గిర్మాజీపేటలో ఓ ఇంటి ముందు పార్క్ చేసిన పల్సర్ బైక్, ఫిబ్రవరిలో కాశీబుగ్గలోని వైన్స్ ఎదుట పార్క్ చేసిన స్ప్లెండర్ ప్లస్, మార్చి మూడో వారంలో గిర్మాజీపేటలో ఓ కిరాణా షాపు ముందు పార్క్ చేసిన గ్లామర్, వరంగల్ బస్టాండ్‌లోని ఓ పాన్‌షాప్ ముందు పార్క్ చేసిన స్ప్లెండర్ బైక్‌లను దొంగిలించాడు. వాటిని వరంగల్ రైల్వేస్టేషన్ స్టాండ్‌లో దాచిపెట్టాడు. వాటిలో ఒక బైక్‌ను శుక్రవారం తన సొంత గ్రామమైన మల్లూరులో విక్రయించడానికి వెళ్తున్నాడు. ఈ క్రమంలో వాహన తనిఖీలు చేస్తుండగా ఇంతెజార్‌గంజ్ పోలీసులు నిందితుడిని చాకచక్యంగా పట్టుకున్నారు. అతడి నుంచి 4 బైక్‌లు, ఆటోను స్వాధీనం చేసుకున్నట్లు ఏసీపీ తెలిపారు. నిందితుడిని పట్టుకోవడంలో ప్రతిభ కనబర్చిన సీఐ శివకుమార్, ఎస్సై వెంకన్న, హెడ్‌కానిస్టేబుల్ రవీందర్‌రెడ్డి, భిక్షపతి, కానిస్టేబుళ్లు శివకుమార్, రాజశేఖర్, ఉపేందర్‌ను ఏసీపీ అభినందించారు.

దొంగకు రిమాండ్

చెన్నారావుపేట: దొంగను పట్టుకొని రిమాండ్‌కు తరలించినట్లు నెక్కొండ సీఐ చంద్రమోహన్ తెలిపారు. ఈ నెల 15న మండలకేంద్రంలోని మండల మల్లికాంబ ఇంట్లో 10 గ్రాముల బంగారం, 300 గ్రాముల వెండి వస్తువులు, 50 కిలోల బియ్యం దొంగతనానికి గురయ్యాయి. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ నేపథ్యంలో దుగ్గొండి మండలం చలపర్తి గ్రామానికి చెందిన కోల నర్సయ్య ఏడాది కాలంగా చెన్నారావుపేటలోని తన బంధువుల ఇంట్లో ఉంటున్నాడు. ఎవరూ లేని ఇంట్లో దొంగతనాలు చేస్తున్నాడు. విచారణ చేపట్టిన పోలీసులు అతడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. కాగా, దొంగను పట్టుకోవడంలో ప్రతిభ కనబర్చిన కానిస్టేబుల్ సురేశ్, అనాలసిస్ట్ సాల్మాన్